Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

స్పాట్ ఎడిషన్

epaper.telanganaveena.com హైదరాబాద్ మంగళవారం 18.06.2024

## మల్లేపల్లిలో ఐటీఐ స్కిల్ డెవలప్‌మెంట్ అప్‌గ్రేడేషన్ ప్రాజెక్టుకు సీఎం రేవంత్ భూమి పూజ



తెలంగాణవీణ, హైదరాబాద్

హైదరాబాద్ : మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో ఐటీఐ స్కిల్ డెవలప్‌మెంట్ అప్ గ్రేడేషన్ ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టాటా టెక్నాలజీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) మార్చాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిదాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో పదేళ్లకుగానూ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.ఈ ప్రాజెక్టులో భాగంగా 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తారు. ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటీసీల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు. శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘ కాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్ప కాలిక (షార్ట్ టర్మ్) కోర్సుల్లో శిక్షణ అందిస్తారు. గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఏటీసీలతో రానున్న పదేళ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందుతారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చే ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.2,324.21 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.307.96 కోట్లు (13.26 శాతం) కాగా టీటీఎల్ వాటా రూ.2016.25 కోట్లు (86.74). ఏటీసీలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పని చేస్తాయి. అలాగే ఈ ఏటీసీలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి. ఏటీసీల్లో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి టీటీఎల్ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. ఏటీసీలు భవిష్యత్తులో తమ సేవలను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందజేస్తాయని అధికారులు తెలిపారు.

## ఒక మేనేజర్ మిస్సింగ్.. మరో మేనేజర్ ఆత్మహత్య..

## మరిన్ని చిక్కుల్లో దర్శన్?



తెలంగాణవీణ,జాతీయం

తన అభిమాని రేణుకా స్వామి మర్డర్ కేసులో అరెస్ట్ అయి పోలీసుల కస్టడీలో ఉన్న నటుడు దర్శన్‌కు చెందిన ఫామ్‌హౌస్‌లో మేనేజర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బెంగళూరు శివార్లలోని నటుడు దర్శన్‌కు చెందిన ఫామ్‌హౌస్‌లో మేనేజర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగు చూసింది. ఈ మేనేజర్ మానసిక కుంగుబాటుకు గురై డెత్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటన అనేకల్ తాలూకాలోని బగ్గనదొడ్డిలో చోటుచేసుకుంది. మృతి చెందిన మేనేజర్ పేరు శ్రీధర్. గత ఏప్రిల్‌లో మేనేజర్ శ్రీధర్ ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీధర్ బగ్గనదొడ్డిలోని దుర్గా ఫాంహౌస్‌లో మేనేజర్‌గా పని చేశాడు. డెత్ నోట్ రాసి విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని చూసిన శ్రీధర్ స్నేహితుడు పోలీసులకు సమాచారం అందించాడు.పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించగా మేనేజర్ శ్రీధర్ ఫామ్ హౌస్ పక్కన రక్తకారి రక్తమోడుతూ మృతి చెందినట్టు గుర్తించారు. ఏడాది పాటు మేనేజర్‌గా పనిచేసిన శ్రీధర్ ఫాంహౌస్ పక్కనే ఉన్న బండరాయిపై అనాథగా శవమై కనిపించాడు. దాదాపు 2 ఎకరాల 36 ఎకరాల విస్తీర్ణంలో ఫామ్ హౌస్ నిర్మాణం జరుగుతోంది. అయితే నా చావుకు నేనే కారణం, ఒంటరితనం నన్ను వేధిస్తోంది అంటూ సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాఅయితే మరణానికి ముందు దర్శన్ ఫాంహౌస్ మేనేజర్ రాసిన డెత్ నోట్ అనుమానాలకు తావిస్తోంది. డెత్ నోట్ స్వయంగా రాసిన మేనేజర్ శ్రీధర్ డెత్ నోట్ పై సంతకం పెట్టి బొటనవేలు ముద్ర కూడా వేశారు. ఇదే ఇప్పుడు అనుమానాలకు కారణాం అవుతోంది. అంతేకాదు తన మరణానికి ముందు సెల్ఫీ వీడియో కూడా చేశాడు. కొన్ని కారణాల వల్ల నా వ్యక్తిగత ఒంటరితనం నన్ను ఇబ్బంది పెడుతోంది. నాకు జీవించాలనే కోరిక లేదు, నా మరణానికి నేనే కారణం. నా మరణానికి గల కారణాలు, నేపథ్యం గురించి స్నేహితులు, కుటుంబ సభ్యులు సహా ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దు. నేను ఫోన్ చేసిన ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దు. నా చావుకు నేనే కారణమని మా ఇంట్లో నాన్న, అమ్మ, అక్కాచెల్లెళ్లతో సహా అందరికీ చెబుతున్నాను అంటూ పేర్కొన్నారు. ఓవరాల్ గా మేనేజర్ శ్రీధర్ చనిపోయే ముందు తీసిన 1 నిమిషం వీడియోలో నా చావుకి నేనే కారణమంటూ 10 సార్లు కన్నా ఎక్కువ క్లెయిమ్ చేశాడు. దీంతో ఆయన ఆత్మహత్యపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రేణుకాస్వామి హత్యకేసులో నిందితుడిగా ఉన్న దర్శన్ గురించి ఆరా తీస్తుండగా.. అతడి మేనేజర్ మల్లికార్జున కూడా మిస్సింగ్ అని తెలిసింది. 2018 నుండి కనిపించకుండా పోయిన ఈ మేనేజర్‌కి దర్శన్ మరియు అతని గ్యాంగ్‌తో సంబంధం ఉందా అని పోలీసులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటికే మిస్సింగ్ కేసును పోలీసులు రకరకాలుగా విచారిస్తుండగా.. మల్లికార్జున రాసినట్లుగా చెబుతున్న లేఖ కలకలం రేపింది. ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది మరియు ఈ లేఖ యొక్క ప్రామాణికత ఇంకా తెలియాల్సి ఉంది. రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్ నిందితుడు కావడంతో అతడి పాత కేసులను కూడా పోలీసులు పరిశీలిస్తున్న నేపథ్యంలో శ్రీధర్ ఆత్మహత్య కేసును మళ్లీ విచారించే అవకాశం ఉంది.ల్పడ్డాడు. ఈ ఘటనపై ఆనేకల్ పోలీస్ స్టేషన్‌లో యూడీఆర్ కూడా నమోదైంది.

## శ్రీ సీతారామ స్వామివారి విగ్రహాలు ధ్వంసం..



హైదరాబాద్ నగరంలోని శ్రీ సీతారాముల ఆలయంలో జూన్ 17వ తేదీ సోమవారం గుర్తుతెలియని దుండగులు హిందూ దేవుళ్ల విగ్రహాలను ధ్వంసం చేశారు. ఈ విషయం కాస్త ఆలస్యంగా బయటికి వచ్చింది. ఈ ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబిల్‌పురా గ్రామంలో చోటుచేసుకుంది. శ్రీ సీతారాముల ఆలయంలోని సీతారామ లక్ష్మణ విగ్రహాలను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని స్థానికులు ఆరోపించారు. దుండగులు రాత్రి సమయంలో ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు అక్కడి స్థానికులు తెలుపుతున్నారు.

* అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు మంజూరు.
* అక్రిడేషన్ కాల పరిమితిని మరో మూడు నెలలు పొడిగింపు..
* కొంతమంది జర్నలిస్టులు జర్నలిజాన్ని అబాసుపాలు చేస్తున్నారు. వాళ్లను కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉన్నది
* తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి..

## సింగరేణి ఉద్యోగులకు హెచ్చరిక..



* అటెండెన్స్ పడ్డాక ఆఫీసు దాటితే ఉపేక్షించేది లేదు
* క్రమశిక్షణ, సమయ పాలన పాటించని ఉద్యోగులు, అధికారులపై కఠిన చర్యలు
* భూగర్భ గనుల్లో అధికారులు రోజూ పని ప్రదేశాలు తనిఖీ చేయాలి
* కంపెనీ మనుగడ సాగాలంటే పని సంస్కృతి మరింత మెరుగుపడాల్సిందే
* సీఎండీ ఎన్ బలరామ్ స్పష్టీకరణ

సింగరేణిలో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించిన సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్ బలరామ్ ఇప్పుడు కంపెనీలో పని సంస్కృతిని పెంచేందుకు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కార్యాలయాల్లో ఉద్యోగులు, అధికారుల సమయ పాలనపై ప్రత్యేక దృష్టి సారించారు. గనులు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు డ్యూటీలకు రాకున్నా కూడా మస్టర్ పడుతున్నట్లు.. మరి కొందరు మస్టర్ పడి బయటకు వెళ్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఆయన తీవ్రంగా స్పందించారు. అలాగే భూగర్భ గనుల్లో పని ప్రదేశాలను సంబంధిత అధికారులు రోజూ తనిఖీ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.

## జగన్ రాజీనామా చెయ్.. బుద్దా వెంకన్న సవాల్

తెలంగాణవీణ, ఏపీ బ్యూరో



* ఈవీఎంలపై అనుమానం వ్యక్తం చేస్తూ జగన్ ట్వీట్
* పులివెందుల ఎమ్మెల్యే పదవికి జగన్ రాజీనామా చేయాలని వెంకన్న డిమాండ్
* బ్యాలెట్ పద్ధతిలోనే ఉప ఎన్నిక నిర్వహించాలని ఈసీని కోరుదామన్న నేత
* ఈసారి గతంలో వచ్చినంత మెజార్టీ కూడా జగన్‌కు రాదని స్పష్టీకరణ

ఈవీఎంలపై జగన్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేతలు ఒక్కొక్కరుగా విరుచుకుపడుతున్నారు. జగన్‌కు ఏమాత్రం దమ్ము, ధైర్యం ఉన్నా వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని టీడీపీ నేత బుద్దా వెంకన్న సవాలు విసిరారు. బ్యాలెట్ విధానంలోనే ఉప ఎన్నిక పెట్టాలని ఈసీని కోరుదామని పేర్కొన్నారు. ఉప ఎన్నిక అంటూ జరిగితే ఇప్పుడు వచ్చినంత మెజార్టీ కూడా రాదని పేర్కొన్నారు. పులివెందుల ప్రజలే జగన్‌ను ఓడిస్తారని చెప్పారు. ఆయన ఇకనైనా చిలక జోస్యాలు చెప్పడం మానుకోవాలని వెంకన్న హితవు పలికారు.

ఈ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైంది. కేవలం 11 సీట్లలోనే విజయం సాధించింది. అప్పటి నుంచి వైసీపీ నేతలు ఈవీఎంలపై తీవ్ర ఆరోపణలు చేస్తుండగా, తాజాగా జగన్‌కు ఈవీఎంలపై అనుమానం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. ఇకపై ఎన్నికల్లో బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. జగన్ ట్వీట్‌తో టీడీపీ నేతలు ఒక్కసారిగా యాక్టివ్ అయ్యారు. గత ఎన్నికల సమయంలో ఈవీఎంలకు వంతపాడుతూ మీడియాతో జగన్ మాట్లాడుతున్న వీడియోను షేర్ చేశారు

## పవన్ కు పోలీసుల గౌరవ వందనం



తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

* విజయవాడలో పర్యటిస్తున్న ఏపీ డిప్యూటీ సీఎం
* జలవనరుల శాఖ అతిథిగృహంలో పవన్ కు అధికారుల స్వాగతం
* సచివాలయంలో తన పేషీని పరిశీలిస్తారని వెల్లడి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు పోలీసులు గౌరవ వందనం చేశారు. పవన్ కల్యాణ్ విజయవాడలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం గన్నవరం ఎయిర్ పోర్ట్ లో దిగిన పవన్ కల్యాణ్.. అక్కడి నుంచి నేరుగా జలవనరుల శాఖ అతిథిగృహానికి చేరుకున్నారు. అక్కడి అధికారులు డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసులు ఆయనకు గౌరవ వందనం చేశారు. విజయవాడలో తనకోసం ఏర్పాటు చేస్తున్న క్యాంపు కార్యాలయాన్ని పవన్ సందర్శించారు. అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించి, అవసరమైన మార్పులు సూచించారు.

ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయితో కలిసి క్యాంపు కార్యాలయం భవనాన్ని పవన్ కల్యాణ్ పరిశీలించారు. బిల్డింగ్ పై అంతస్తులో నివాసం, కింది అంతస్తులో ఆఫీస్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆఫీస్ పక్కనే సమావేశ మందిరం ఉండడంతో పవన్ కల్యాణ్ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆపై పవన్ కల్యాణ్ అక్కడి నుంచి నేరుగా జనసేన కార్యాలయం చేరుకున్నారు. అనంతరం పవన్ కల్యాణ్ ఏపీ సచివాలయంకు వెళతారని, అక్కడ తన పేషీని పరిశీలిస్తారని జనసేన పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఏపీలో రెండు ఎమ్మెల్సీ స్థానాల ఉపఎన్నికల

తెలంగాణవీణ, ఏపీ బ్యూరో




* ఎన్నికల ముందు వైసీపీని వీడిన ఎమ్మెల్సీలు సి.రామచంద్రయ్య, ఇక్బాల్
* టీడీపీలో చేరిన ఇద్దరు ఎమ్మెల్సీలపై మండలి చైర్మన్ అనర్హత వేటు
* ఆ రెండు స్థానాలకు జులై 12న ఉప ఎన్నికలు

ఏపీలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన ఎమ్మెల్సీలు సి.రామచంద్రయ్య, షేక్ ఇక్బాల్ పై మండలి చైర్మన్ అనర్హత వేటు వేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నికకు జూన్ 25న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల దాఖలుకు జులై 2వ తేదీ తుది గడువు. నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు జులై 5 వరకు అవకాశం ఉంటుంది. జులై 12న పోలింగ్ నిర్వహించి, అదే రోజున ఫలితాలు వెల్లడిస్తారు